విభాగం 1

# 1.1 తెలుగు తల్లి



కవి: వేంకట పార్వతీశ కవులు

1.* తెలుఁగు మాటల పంచదారల
తీపుఁ గాంచిన తెలుఁగు తల్లీ!
తెలుఁగు పాటల తేనెతేటల
దెసల నించిన తెలుఁగు తల్లీ!


2. తెలుఁగు తేజము దిక్కు దిక్కుల
నిలుపనేర్చిన తెలుఁగు తల్లీ!
"దేశభాషలఁ దెలుగు లెస్స" ను
తీర్పుఁ గాంచిన తెలుఁగు తల్లీ!

3. దేశ దేశములందు ప్రాభవ
దీప్తిఁ జూపిన తెలుఁగు తల్లీ!
పావనములగు జీవనదులకు
దావులొసఁగిన తెలుఁగు తల్లీ!



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com





4. పంట పొలములఁ బాఁడి పశువులఁ
బ్రబలి యుండెడి తెలుఁగు తల్లీ!
మూడు కొండల కోటలోపల
మూర్తిఁ గాంచిన తెలుఁగు తల్లీ!



5. * పుణ్య సతులకు భక్తవరులకుఁ
బుట్టినిల్లగు తెలుఁగు తల్లీ!
ఎందు చూచినఁదోఁచు నీకిదె
వందనము మా తెలుఁగు తల్లీ!

## సారాంశం

ఓ తెలుగు తల్లీ! నీ గొప్పతనాన్ని ఏమని వర్ణించగలనమ్మా! నీ మాటలు, పాటలు తేనెలాగా తియ్యగా ఉంటాయి. నీ కీర్తి నాలుగు దిక్కుల వ్యాపించి మారుమోగుతోంది. నీ తేజస్సు (కాంతి) ను ప్రపంచమంతటా వ్యాపింపజేసిన గొప్పదానివి తల్లీ. "దేశభాషలందు తెలుగు లెస్స" అని అందరి చేత పొగడబడ్డావు. దేశ విదేశాల్లో గొప్పతనమనే వెలుగులను ప్రసరింపజేసావు.

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.com

ఓ తెలుగు తల్లీ! పవిత్రమైన జీవనదులు నీ నేలలో ప్రవహించడానికి దారినిచ్చావు. తెలుగుదేశం పాడిపంటలతో సస్యశ్యామలంగా సుభిక్షంగా ఉంటుంది. మూడు లింగాలైన శ్రీశైలం, దక్షారామం, కాళేశ్వరం మధ్యలో నివసిస్తున్న ఓ తెలుగు తల్లీ! నీ నేల చానమ్మ, ప్రోలమ్మ, రుద్రమదేవి, నాగమ్మ, మాంచాల వంటి ఎందరో వీర వనితలకు, త్యాగయ్య, అన్నమయ్య, క్షేత్రయ్య, గోపన్న వంటి ఎందరో గొప్ప భక్తులకు పుట్టినిల్లు. ఏ వైపు చూసినా కనిపించే నీ రూపానికి నా వందనాలు.

## అభ్యాస వేదిక

### I కింది పదాలకు అర్థాలను తెలుసుకుందాం.

1. దెస = దిక్కు
2. తేజం = వెలుగు
3. లెస్స = బాగు
4. ప్రాభవం = గొప్పదనం
5. దీప్తి = కాంతి
6. పావనం = పవిత్రం
7. తావులు = స్థానాలు, ప్రదేశాలు
8. ఒసగిన = ఇచ్చిన
9. ప్రబలు = వ్యాపించు
10. సతి = భార్య

### II ప్రకృతి - వికృతి

1. దిశ - దిక్కు
2. పుణ్యం - పున్నెం
3. భక్తి - బత్తి
4. స్థానం - తావు
5. భాష - బాస



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

## III వ్యతిరేక పదాలు

1. తీపి × చేదు
2. జీవం × నిర్జీవం
3. పుణ్యం × పాపం
4. పుట్టినిల్లు × మెట్టినిల్లు

## IV జతపరచండి

1. తెలుగు మాటల – తెలుగు తల్లీ
2. దేశ భాషల – దిక్కుదిక్కుల
3. దీప్తిఁ జాపిన – తేనె తేటల
4. తెలుగు తేజము – పంచదారల
5. తెలుగు పాటల – తెలుగు లెస్స

## V చదువుదాం, ఆలోచిద్దాం, రాద్దాం



1. ---------- గాంచిన తెలుగు తల్లీ!
2. ---------- నదులకుఁ దావులొసఁగిన తెలుగు తల్లీ!
3. ---------- పశువులఁ బ్రబలి యుండెడి తెలుగు తల్లీ!
4. ---------- భక్తవరులకు బుట్టినిల్లగు తెలుగుతల్లీ!
5. ---------- నీకిదే వందనం మా తెలుగు తల్లీ!

## VI విడదీసి రాయండి

1. పుట్టినిల్లు –
2. నీకిదె –
3. తీపుఁగాంచిన –
4. దేశములందు –
5. పావనములగు –

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.com

## VII ప్రశ్నలు

1. తెలుగు పాటలు, మాటలు ఎలా ఉంటాయి?

2. తెలుగు తల్లి గొప్పదనం ఎంత వరకు వ్యాపించింది?

3. తెలుగుదేశం ఎలా ఉంటుంది?

4. తెలుగు తల్లి ఎక్కడ నివసిస్తున్నదని కవి పేర్కొన్నాడు?

5. తెలుగు నేల ఎవరెవరికి పుట్టినిల్లని కవి చెప్పాడు?

## VIII భాషను గురించి తెలుసుకుందాం



తెలుగు భాషలోని పదాలను ఐదు రకాలుగా విభజించారు. వీటిని భాషా భాగాలు అంటారు.

1) నామవాచకం

2) సర్వనామం

3) క్రియ

4) విశేషణం

5) అవ్యయం

1) **నామవాచకం** : పేర్లను గూర్చి తెలిపేది 'నామవాచకం'.

ఉదా॥ రాముడు, సీత, హిమాలయాలు, గంగానది, ఏనుగు, చిలుక

2) **సర్వనామం**: నామవాచకానికి బదులుగా వాడబడే పదాలను 'సర్వనామాలు' అంటారు.

ఉదా॥ అతడు, ఆమె, అది, వారు

3) **క్రియ** : పనిని గూర్చి తెలిపేది క్రియ.

ఉదా॥ చదవడం, రాయడం, తినడం, పాడడం. ఆడడం

4) **విశేషణం** : నామవాచకం యొక్క గుణాలను తెలిపే పదాలను 'విశేషణాలు' అంటారు.

ఉదా॥ అందమైన, తియ్యని, నల్లని, మంచి

5) **అవ్యయం** : లింగ, వచన, విభక్తులు లేని పదాలను 'అవ్యయాలు' అంటారు.

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

5th Telugu Reader _unit1.indd 5 05-07-2019 14:44:28

అ) 'నామవాచకం' అంటే పేర్లను గూర్చి తెలిపే పదాలని తెలుసుకున్నారు కదా! కింది వాక్యాలలో నామవాచక పదాల కింద గీత గీయండి.

1) రవి మధురై వెళ్ళాడు.

2) కుక్క విశ్వాసం గల జంతువు.

3) గీత, సంధ్య, లావణ్య, సరఫినా సినిమాకు వెళ్ళారు.

ఆ) సర్వనామం అంటే నామవాచకానికి బదులుగా వాడబడే పదాలు అని తెలుసుకున్నారు కదా! కింది వాక్యాలలో సర్వనామ పదాలకు గీతలు గీయండి.

1) అనిత పొలానికి వెళ్ళింది. ఆమె వరి పైరు కోసింది.

2) పిల్లి పాలు తాగింది. అది బయటికి వెళ్ళింది.

3) రవి బడికి వెళ్ళాడు. అతడు పరీక్ష రాశాడు.

## IX విద్యార్థులకు సూచన

1. తెలుగు తల్లిని కీర్తించే పాటలను సేకరించి తరగతి గదిలో పాడి వినిపించండి.

## X ఉపాధ్యాయులకు సూచన

1. తెలుగు కవులను విద్యార్థులకు పరిచయం చేయండి.

### ప్రణాళికా పని

కింద ఇచ్చిన పదాల ఆధారంగా ఈ పేరా పూర్తి చేయండి



(దర్శనం, మిత్రులం, పురాతన, స్నానం, చెరువు, ఈత )

మా ఊరిలో ఒక --------- మైన గుడి ఉంది. ఆ గుడి పక్కనే పెద్ద -------ఉంది. ఆ చెరువులో ఎప్పుడూ నీళ్ళు ఉంటాయి. ఎండాకాలం రాగానే మా ------- అందరం కలిసి రోజూ గుడికి వెళ్తాం. అక్కడ గుడిలో ఉన్న దేవుణ్ణి -------- చేసుకుని క్రికెట్, కబడ్డీ, దాగుడుమూతలు మొదలైన ఎన్నో ఆటలు ఆడుకుంటాం. ఎండ నెత్తి మీదకు రాగానే అందరం కలిసి చెరువులో ----- చేస్తాం. ఆ చల్లని నీటిలో చాలాసేపు -------- కొడుతూ ఉంటాం.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

5th Telugu Reader _unit1.indd 6 05-07-2019 14:44:28

www.Padasalai.Net www.Trb Tnpsc.com

విభాగం
1

# 1.2 మన భాషలు




**భారతి** : (సౌధమంటే భవనం, సౌధమంటే భవనం ఇలా చదువుతూ) అమ్మా..... చెల్లెల్ని చూడు, నేను చదువుకుంటూంటే ఏవో శబ్దాలు చేస్తూ ఆటంకం కలిగిస్తోంది.

**అమ్మ** : సుధాత్రీ ఇక్కడికి రా! ఎందుకలా గోల చేస్తున్నావ్? అక్కయ్యను చదువుకోనియ్యి.

**మామయ్య** : భారతీ ! ఓ సారి ఇలా రావమ్మా! ఈ పుస్తకం నీదేనా? ఏమిటి చదువుతున్నావు?

**భారతి** : "ఆడిన మాట" పాఠం. "ఆవు పులి" కథ మామయ్యా!

**మామయ్య** : ఈ పాఠంలో "పూరియు మేయ నేర .... " ఈ పంక్తిలో పూరి అనే శబ్దానికి అర్థమేమిటో తెలుసా?



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

5th Telugu Reader _unit1.indd 7 05-07-2019 14:44:28

భారతి : పూరి అంటే పూరీ. మనం తినేది.

మామయ్య : (నవ్వుతూ .... ) కాదు కాదు. పశువులు మేసే పూరి – అంటే గడ్డి.

భారతి : ఓహో! అయితే ఈ పూరి వేరన్నమాట. ఔను మామయ్య! ఇందాక నువ్వు శబ్దం అన్నావు. మరీ, ఓ గ్లాసు కిందపడినప్పుడూ, టపాసులు కాల్చినప్పుడూ అయ్యే చప్పుడును కూడా శబ్దం అని అంటాం కదా! అదీ ఇదీ ఒకటేనా?

మామయ్య : కాదు. మనం గుర్తుపట్టడానికి వీలయ్యే ధ్వని ఒకటి, మనం భావం గ్రహించడానికి వాడే పదం ఒకటి. ఇలా శబ్దాన్ని రెండు అర్థాల్లో వాడవచ్చు. నువ్వన్నట్లుగా ప్రతి ధ్వనికీ లేదా ప్రతి శబ్దానికీ అర్థాలుండవు. ఉదా॥ పిల్లలు, బుడతలు అనే పదాలు అర్థవంతమైన ధ్వనులు / శబ్దాలు. ల్లలుపి, డలుతబు ఇవి ధ్వనులే కాని అర్థవంతమైన శబ్దాలు కావు. అంటే మాటలు కావన్నమాట.

భారతి : మామయ్యా! చేతులతో సైగలు కూడా చేస్తాం కదా!

మామయ్య : అదీ నిజమే. సైగలు కూడా మన భావాన్ని ఇంకొకళ్ళకి చెప్పడానికే ఉపయోగపడతాయి.

భారతి : మన భావాన్ని చెప్పడానికి మాట్లాడుతాం, రాస్తాం కదా!

మామయ్య : అలా మాట్లాడిన దాన్ని మనం ఏమంటామో తెలుసా?

భారతి : "భాష" అంటాం కదా! మరి రాసేదాన్ని ఏమంటాం?

మామయ్య : అదీ భాషే, అంటే నోటి భాషకు రాత రూపమన్న మాట. ఇందాక నువ్వు సైగలు అన్నావు కదా! అది కూడా ఒక రకంగా భాషే.

భారతి : అయితే భాష ఇన్ని విధాలుగా ఉంటుందన్నమాట!

మామయ్య : అవును మాట్లాడే భాషను "వాగ్రూప భాష" అని, రాసే భాషను "లిఖిత రూప భాష" అని, సైగల భాషను "సంకేత భాష" అని అంటాం. అంటే భాష వాగ్రూపంగానూ, లిఖిత రూపంగానూ, సంకేత రూపంగానూ ఉండవచ్చు.

భారతి : మూగ, చెవిటి వాళ్ళు సంకేత భాషను వాడతారు కదా!

మామయ్య : వాళ్ళే కాదు మనమందరం వాడతాం. కళ్ళతో, చేతులతో మనం చేసే సైగలు, మనం జ్ఞాపకం పెట్టుకోవడానికి వాడే గుర్తులు మొదలైనవన్నీ సంకేతాలే. రక్షణ సమాచారాన్ని చేరవేయడానికి, వైజ్ఞానిక అంశాల్ని గుర్తుంచుకోవడానికి లిఖిత సంకేతాన్ని ఉపయోగిస్తారు. మన ఆలోచనలు కూడా భాషలోనే సాగుతాయి తెలుసా?



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

5th Telugu Reader _unit1.indd 8 05-07-2019 14:44:28

**భారతి** : అదెలా?

**మామయ్య** : ఇప్పుడు నువ్వు ఓ విషయం గురించి చెప్పాలనుకున్నప్పుడు, ముందు ఆలోచిస్తావు కదా! అంటే ఆ ఆలోచన నువ్వు మాట్లాడే భాషలోనే ఉంటుందా, లేదా?


**భారతి** : ఔను, నిజమే. మనకు వచ్చే కలల్లో కూడా మన భాష ఉంటుంది కదా మామయ్య!

**అమ్మ** : మనం మెలకువగా ఉన్నప్పుడు మాట్లాడే భాషే కలలో కూడా వినిపిస్తుంది. భాష వల్ల మనకు చాలా ఆనందం కలుగుతుంది. ఆనందమే కాదు, మన పూర్వీకుల గాథలు, కథలు, సంస్కృతీసంప్రదాయాలు, చరిత్ర ..... ఇలా ఒకటేమిటి అనేకమైన వాటిని భాష వలననే మనం తెలుసుకోగలుగుతున్నాం.

**మామయ్య** : భారతీ! మీ అమ్మ చెప్పింది అక్షరాల నిజం.

**భారతి** : ఆటలు, పాటలు, నాటికలు, ఉపన్యాసాలు, మిమిక్రీ, ప్రకటనలు...... ఇలా అన్నిటిలోనూ మనం భాషను ఉపయోగిస్తూనే ఉంటాం కదా అమ్మా!

**అమ్మ** : రోజూ మనం చదివే పత్రికల్లో, మనం పాడుకునే గేయాల్లో, కవుల రచనల్లో, నిత్యం రాసుకునే డైరీల్లో, కరపత్రాల్లో ..... ఇలా అనేక వ్యవహార రూపాల్లో కనిపిస్తుంది.



**మామయ్య** : శిలాశాసనాల్లోని భాష ఆధారంగానే మనం కొంత చరిత్ర తెలుసుకోగలుగుతున్నాం భారతీ!

**భారతి** : మామయ్య మా తరగతిలో కొంతమంది పిల్లలు మాట్లాడుతుంటే నాకు అసలు అర్థం కాదు. వాళ్ళు అదేదో వేరే భాష అని అంటారు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.com

**మామయ్య** : మనం తెలుగులో ఎలా మాట్లాడుకుంటున్నామో, వాళ్ళు వాళ్ల భాషలో అలానే మాట్లాడుకుంటారు.

**భారతి** : వాళ్ళ భాష అంటే ఒక్కొక్కరికి ఒక్కో భాష ఉంటుందా?

**మామయ్య** : అలా కాదు. ఒక్కొక్కరికి ఒక్కో భాష అని కాదు. ప్రాంతాలు, పరిసరాలు మొదలైన కారణాలనుబట్టి ఆయా వ్యక్తులు ఆయా భాషలు మాట్లాడుతుంటారు.

**భారతి** : ఒక్కరే ఎన్ని భాషలనైనా నేర్చుకోవచ్చా?

**అమ్మ** : అవును నేర్చుకోవచ్చు. మీ మామయ్య తెలుగు, తమిళం, ఇంగ్లీష్, హిందీ, కన్నడం, బెంగాలీ భాషలో మాట్లాడగలడు తెలుసా!

**భారతి** : అమ్మ బాబోయ్! మామయ్యకు ఆరు భాషలు వచ్చా!

**మామయ్య** : మన రాష్ట్రంలో ఏయే భాషలు మాట్లాడే వాళ్ళున్నారో తెలుసా?

**భారతి** : తెలుగు, తమిళం, మలయాళం, కన్నడం, ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు మాట్లాడే వాళ్ళున్నారు.

**మామయ్య** : అంతే కాదు. మన రాష్ట్రంలోని నీలగిరి అడవులలో తుళు, కొండ, కోయ వంటి భాషలు మాట్లాడే గిరిజన ప్రజలున్నారు. ఈరోడ్డు, క్రిష్ణగిరి జిల్లాలో కన్నడమూ, తిరువళ్ళూరు జిల్లాలో తెలుగు, వేలూరు జిల్లాలో ఉర్దూ, మదరాసు మన రాష్ట్ర రాజధాని అయినందువలన వృత్తి వ్యాపారాల్లో పలు భాషల ప్రజలు ఇక్కడ నివసిస్తున్నారు. హిందీ, గుజరాతీ, మలయాళం, బీహారి వంటి భాషలు మాట్లాడే ప్రజలు ఇక్కడ నివసిస్తున్నారు.

**భారతి** : అసలింతకూ మనదేశంలో ఎన్ని భాషలు ఉన్నాయి మామయ్య?

**మామయ్య** : ఇది కూడా మంచి ప్రశ్న. మన దేశంలో 1652 భాషలు ఉన్నాయట. ప్రపంచంలో ఏడు వేల పైచిలుకు భాషలు ఉన్నాయని ఒక అంచనా.

**భారతి** : అమ్మో! ఇన్ని భాషలా?

**అమ్మ** : భారతీ! పది రూపాయల నోటు మీద "పది రూపాయలు" అని అనేక భాషల్లో రాసి ఉంటుంది గమనించావా?

**భారతి** : లేదమ్మా!

**మామయ్య** : ఇదిగో చూడు. ఒక్క పది రూపాయల నోటు మీదే కాదు. ప్రతి నోటు మీద ఉంటాయి.

**భారతి** : ఔను, నిజమే మామయ్యా! ప్రాచీన కాలంలో పుట్టిన భాషలు ఇప్పటికీ ఉన్నాయి కదా మరి!

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

5th Telugu Reader _unit1.indd 10 05-07-2019 14:44:28




**మామయ్య** : కొన్ని వేల ఏళ్ళ నుంచి కొన్ని మాటలు వాడుకలో ఉన్న భాషను ప్రాచీన భాష అంటాం. మన కేంద్ర ప్రభుత్వం సంస్కృతం, తమిళం, తెలుగు, కన్నడం, మలయాళ భాషను ప్రాచీన భాషలుగా కూడా గుర్తించింది.

**భారతి** : ఓహో! అలానా!

**అమ్మ** : నీకు తెలుసా! ఒరియా, కాశ్మీరీ, అస్సామీ, బెంగాలీ, మణిపురి మొదలైన భాషలన్నీ మన దేశంలో మాట్లాడే భాషలేనని తెలుసా?

**భారతి** : తెలియదు. అబ్బబ్బా, అన్ని భాషలా? అసలు ఇన్ని భాషలు ఎందుకు తయారు చేశారో?

**మామయ్య** : ఇది ఎవరో ఒకరు, ఎప్పుడో కూర్చుని చేసే పని కాదమ్మా. మనిషి మాట్లాడటం మొదలు పెట్టినప్పటి నుండే భాషలు ఆవిర్భవించాయి. వీటిలో కొన్నిటికి లిపి ఏర్పడింది. ఇది సహజంగా జరిగిన ప్రక్రియ.


**భారతి** : లిపి ఉన్న భాషలు అన్నారు కదా! లిపిలేని భాషలు ఉంటాయా?

**మామయ్య** : కొన్ని భాషల వాళ్ళు వాళ్ళ భావాలను తెలపడానికి కొన్ని గుర్తులు పెట్టుకున్నారు. ఆ గుర్తులను వాడగా వాడగా రాతలో అక్షరాలు ఏర్పడ్డాయి. ఆ అక్షరాలను గుర్తులతో రాసే విధానాన్ని లిపి అంటారు. మిగిలిన భాషల వాళ్ళు కొందరు రాసుకోవడానికి ఆ విధంగా లిపిని తయారు చేసుకోలేదు. ఇతరుల లిపిని వాడుకోనూ లేదు. కాబట్టి కొన్ని భాషలకు లిపి లేదు. ఈ లిపి కూడా మారుతూ వచ్చింది. ఇప్పుడు అనేక భాషల లిపుల్లో ఎన్నో మార్పులు వచ్చాయి.

**భారతి** : మామయ్యా! నువ్వు మొదట్లో లిఖితరూప భాష అన్నావు కదా! అది ఇదేనా?



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com



**మామయ్య** : ఔను, భాషకు లిఖిత రూపం రావడం వల్లనే వైజ్ఞానికాభివృద్ధి సాధ్యమైంది.

**భారతి** : తాళపత్ర గ్రంథాలు అంటారు కదా! అంటే ఏమిటి?

**మామయ్య** : లిపిని మొదట బంకమట్టి బిళ్ళల మీద, ఇటుకల మీద, చెట్ల మీద, బండలమీద, పత్రాల మీద ఆ తర్వాత తాటాకుల మీద రాయటం అలవాటు చేసుకున్నారు. తాటాకుల మీద ఘంటంతో రాసిన పుస్తకాల్ని తాళపత్ర గ్రంథాలని అంటాం. తాళపత్రం అంటే తాటాకు అన్నమాట.

**భారతి** : మనం ఇప్పుడు అచ్చు పుస్తకాలు చదువుతున్నాం కదా!

**మామయ్య** : ఔను ముద్రణ కంటే ముందు రాగిరేకులమీద చెక్కేవారు. అన్నమాచార్యుల వారు పాడిన ఎన్నో పాటలను రాగిరేకులమీద చెక్కించారు.

**భారతి** : ముద్రణాయంత్రం రావడం లిఖిత భాషకు మంచిదైంది కదా మామయ్యా!

**మామయ్య** : బాగా చెప్పావు. ముద్రణ అనేది అనేక భాషల సాహిత్యాలను బతికిస్తూ ఉంది. అనేక వైజ్ఞానిక, చారిత్రక, సాంఘిక విషయాల సంపదను తరతరాల వాళ్ళు అందుకొని కాపాడుకోవడానికి వీలు కల్పించింది.

**భారతి** : మామయ్యా! భాషల గురించి తెలుసుకొంటున్న కొద్దీ ఇంకా తెలుసుకోవాలనిపిస్తూంది.

**అమ్మ** : భారతీ! ఈనాటికి ఇది చాలమ్మా! తెలుసుకొన్న విషయాల్ని చక్కగా గుర్తించుకొని నీ స్నేహితురాళ్ళతో చర్చించు. ఇక భోజనం చేద్దాం పదండి.

## అభ్యాస వేదిక

### I కింది పదాలకు అర్థాలను తెలుసుకుందాం.

1. ధ్వని = శబ్దం
2. లిపి = భాషకు గల అక్షర రూపం



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

5th Telugu Reader _unit1.indd 12 05-07-2019 14:44:28

3. తాళపత్రం = తాటి ఆకులు
4. ఘంటం = రాసే సాధనం
5. శిలాశాసనాలు = రాతి బండలపైన రాసిన విషయాలు
6. గిరిజనులు = అడవులలో జీవించేవారు.

## II ప్రకృతి – వికృతి

1. భాష – బాస
2. పుస్తకం – పొత్తం
3. అమ్మ – అంబ
4. కథ – కత
5. భోజనం – బోనం

## III వ్యతిరేకపదాలు

1. ఆటంకం × నిరాటంకం
2. కింద × పైన
3. నిజం × అబద్ధం
4. ముద్రితం × అముద్రితం

## IV జతపరచండి

1. వాగ్రూప భాష – చరిత్ర
2. లిఖితరూప భాష – సైగల భాష
3. సంకేత భాష – మాట్లాడే భాష
4. శాసనాలు – రాసే భాష

## V చదువుతాం! ఆలోచిస్తాం! రాస్తాం



1) మన దేశంలోని మొత్తం భాషలు ---

అ) 1652 ఆ) 1000 ఇ) 1600 ఈ) 2000

2) సౌధం అనగా ----

అ) పుష్పం ఆ) భవనం ఇ) గుడి ఈ) చెట్టు



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

3) మూగవాళ్ళు వాడే భాష ---

అ) వాగ్రూప భాష ఆ) సంస్కృత భాష ఇ) సంకేత భాష ఈ) ఆంగ్ల భాష

4) చరిత్రను దేని ఆధారంగా తెలుసుకుంటున్నాం

అ) శిలాశాసనాలు ఆ) పురాణాలు ఇ) కథలు ఈ) చెట్లు

## VI కలిపి రాయండి

1. సౌధము + అంటే =
2. కాదు + అమ్మా =
3. చాలు + అమ్మా =

## VII ప్రశ్నలు

1) భాష అనగానేమి?

2) వాగ్రూప భాష అనగానేమి?

3) లిఖిత రూప భాష అనగానేమి?

4) తాళపత్ర గ్రంథాలు అనగానేమి?

5) అన్నమాచార్యుల కీర్తనలు వేటిపై చెక్కించారు?

## VIII భాషను గురించి తెలుసుకుందాం.



కింది పేరాను చదవండి నామవాచకాలు, సర్వనామాలు, విశేషణాలు గుర్తించి పట్టికలో రాయండి

రమ తన స్నేహితురాలు లత ఇంటికి వెళ్ళింది. అక్కడ రమ పెద్ద మామిడి చెట్టు, గుబురుగా పెరిగిన జామ చెట్టు, సపోటా చెట్లు చూసింది. వాళ్ళ ఇంట్లో ఇవే కాక చాలా పూల మొక్కలు ఉన్నాయి. ఎన్ని రంగురంగుల పువ్వులో! గులాబీలు, పసుపుపచ్చ చేమంతులు, ఎర్రని మందారాలు ఇలా చాలా ఉన్నాయి. లత రమకు పెద్ద గులాబీ పూవు కోసి ఇచ్చింది. రమ తన బుట్టలో వేసుకుంది. రమ పావని అందమైన పెద్ద తోటలోకి వెళ్ళారు. తియ్యని జామపళ్ళు కోశారు. మాధురికి ఇచ్చారు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

www.Padasalai.Net www.Trb Tnpsc.com

| నామవాచకాలు | సర్వనామాలు | విశేషణాలు |
|---|---|---|
| | | |

## IX విద్యార్థులకు సూచన

1. ప్రాచీన భాషలు ఏవో ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోండి.

## X ఉపాధ్యాయులకు సూచన

1. భాషలోని మాండలిక భేదాలను తెలియజేయండి.

### ప్రణాళికా పని

మన రాజ్యాంగం ఆమోదించిన భాషలు ఏవి? చార్టుపై రాయండి.



www.Padasalai.Net




kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

5th Telugu Reader _unit1.indd 15 05-07-2019 14:44:29

విభాగం 1

చదువు - ఆనందించు

# 1.3 మహాకవి కాళిదాసు



పూర్వం సుధర్మ మహారాజు మధుమంత రాజ్యాన్ని పరిపాలించేవాడు. అతను తన ప్రజలను కన్న బిడ్డల్లాగా చూసుకునేవాడు. అతనికి ఒక్కగానొక్క కుమార్తె. ఆమె పేరు విద్యావతి. సౌందర్యరాశి అన్ని కళలలోను శాస్త్రాలలోను చక్కటి పరిజ్ఞానాన్ని సంపాదించింది. ఆమెకు వివాహం చెయ్యాలని మహారాజు అనుకున్నాడు. కానీ అందులో ఒక చిక్కు వచ్చి పడింది.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

విద్యావతీదేవి తనను ఎవరైతే శాస్త్ర విద్యా చర్చలో ఓడిస్తారో వారినే వివాహం చేసుకుంటానని తీర్మానంగా మహారాజుతో చెప్పింది. అందుకు మహారాజు నగరమంతా దండోరా వేయించాడు.

ఈ విషయం నలుమూలలా పాకింది. విద్యావతితో విద్యా చర్చల్లో పాల్గొనడానికి నలువైపుల నుండి ఎంతో మంది యువకులు ఉత్సాహంతో ముందుకు వచ్చారు. కానీ వారెవ్వరూ కూడా విద్యావతిని ఓడించ లేకపోయారు. ఓడిపోయిన రాజకుమారులు అవమానంతో సభ నుండి వెళ్లిపోయారు.

విద్యావతీదేవి రాజకుమారులను ఓడించడమే కాక వారిని తూలనాడింది. ఆస్థాన పండిత వర్గం ఈ విషయాన్ని గురించి చర్చించారు. ఒక స్త్రీగా ఆమెకు ఎంతో గర్వం ఉందని దానిని ఏదో ఒక విధంగా పోగొట్టాలని నిర్ణయించి ఆమెకు తగిన బుద్ధిని చెప్పాలనుకున్నారు. అందుకు ఒక తెలివిలేనివాడిని, మూర్ఖుని తీసుకొని వచ్చి ఆమెతో వివాహం జరిపించి ఆమె అహంకారాన్ని పోగొట్టాలని అనుకున్నారు.

ఒకానొక రోజు పండిత వర్గంలో ఉన్న కొంతమంది తెలివిలేనివాడు, మూర్ఖుడైన ఒకడిని వెతుక్కుంటూ వెతుక్కుంటూ నగరం పొలిమేర వరకు వెళ్ళారు. అక్కడ ఒక విచిత్రాన్ని చూశారు.ఒక గొర్రెల కాపరి తన గొర్రెల కోసం తాను కూర్చున్న కొమ్మను ఎలా నరుకుతున్నాడో చూసి అందరూ ఆశ్చర్యపోయారు. పైగా అతని తెలివితక్కువతనానికి నవ్వుకున్నారు.

అలాంటి తెలివితక్కువవాడైన ఆ గొర్రెల కాపరిని కిందకి రమ్మని మంచి రుచికరమైన భోజనాలు పెడతామని, రాజకుమారిని ఇచ్చి పెండ్లి చేస్తామని ఆశ చూపించి, అందంగా అలంకరించి, మంచి దుస్తులు వేసి రాజకుమారునిలా నగర వీధులలో తిప్పించారు.

రాజసభకు రాజమర్యాదలతో ఆ గొర్రెల కాపరిని ఆహ్వానించారు. పండిత వర్గం రాజకుమారుడిలా ఉన్న ఆ గొర్రెల కాపరిని చూసి ఎటువంటి పరిస్థితిలోనూ పోటీ సమయంలో నోరు మెదపకూడదని మరీ మరీ చెప్పారు. అందుకు అంగీకరించాడు గొర్రెల కాపరి. విద్యావతీదేవి దగ్గర అతను గొప్ప కవి అని, సైగల ద్వారా సమాధానం చెప్పగలడని అన్నారు.

మరుసటి రోజు రాజసభలో యువరాణి ఒకవైపు, మంచి దుస్తులతో, అలంకరణతో ఉన్న గొర్రెల కాపరి మరొకవైపు పోటీకి సిద్ధంగా ఉన్నారు. పోటీ మొదలయ్యింది.విద్యావతీ దేవి పరమాత్ముడు ఒక్కడేనని సూచించే విధంగా ఒక వేలిని చూపించింది. ఇది అర్థం కాని గొర్రెల కాపరి రెండు వేళ్ళను చూపించాడు.ఇది గమనించిన పండిత వర్గంలో ఒకడు ఆ రెండు వేళ్ళలో ఎంతో అర్థం ఉందని అది ఆత్మ, పరమాత్మ అని వివరించి చెప్పాడు.

నిజం తెలియని విద్యావతి అతనిని నిజంగానే పండితుడని భావించింది. అతనిని మెచ్చుకొని వివాహం చేసుకోవడానికి ఒప్పుకుంది. పండిత వర్గం పన్నిన పథకం ఫలించింది. యువరాణి విద్యావతీదేవికి ఆ గొర్రెల కాపరితో ఎంతో వైభవంగా వివాహం జరిగింది. అతని ప్రవర్తనలో కొంత విచిత్రమైన మార్పులను గమనించింది విద్యావతి. తన భర్త రాజకుమారుడిగా కాక నేలమీద పడుకోవటం చూసి ఆశ్చర్యపోయి అతనిని నిద్రలేపింది.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.com


అతని భాషలో ఉన్న యాసను చూసి దిగ్భ్రాంతి పొందింది. భర్తను అన్ని విషయాలడిగి తెలుసుకొంది. ఇంత మోసం జరిగిందని తెలుసుకున్న విద్యావతి తన జీవితం ఏమవుతుందో అని అమ్మవారిని మొరపెట్టుకొంది.

వెంటనే అమ్మవారు ప్రత్యక్షమై "విద్యావతీ! ఆవేదన పడవద్దు, నీ భర్తను కాళీ ఆలయానికి పంపించు. భక్తిశ్రద్ధలతో ప్రార్థించమను. ఆ దేవి నీ భర్తను తప్పక కరుణిస్తుంది" అని చెప్పి అమ్మవారు అదృశ్యమైంది.

విద్యావతీదేవి తన భర్తను బుజ్జగించి మంచి మాటలతో అతనిని కాళికాలయానికి పంపించింది. ఆ గొర్రెల కాపరి అమ్మవారిని మనస్ఫూర్తిగా వేడుకున్నాడు. కాళికాదేవి ప్రత్యక్షమై "ఆవేదనపడకు నాయనా! నీ నోరు తెరువు. నీ నాలుక మీద బీజాక్షరాలు రాస్తాను. నీవు మహాకవి అవుతావు. పేరు ప్రఖ్యాతులు సంపాదిస్తావు, నా భక్తులలో అగ్రగణ్యుడవు అవుతావు" అని ఆశీర్వదించింది.

కాళికాదేవి వరప్రసాదంతో ఆ గొర్రెల కాపరి గొప్ప కవిగా మారాడు. అమ్మవారిని స్తుతించాడు. అప్పటినుండి ఆ కవి "కాళిదాసు" అన్న పేరుతో చరిత్రలో నిలిచిపోయాడు.

1. కింది బొమ్మలకు రంగులు వేయండి.





kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

5th Telugu Reader _unit1.indd 18 05-07-2019 14:44:29